# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

| సంచిక : 327 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 10-1-2025 | వెల : .రూ. 5.00 |
|---|---|---|---|---|---|



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

- క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో
- 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

న్యూఢిల్లీజనవరి 9 (నీలగిరి ఎక్ప్రెస్):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్

-మిగతా 2 లో



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

### ముగ్గురు నక్సల్స్ హతం

ఛత్తీస్‌గఢ్,
ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం

-మిగతా 2 లో



## 13 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

- అనుమతించిన ఏసీబీ కోర్టు

హైదరాబాద్,జనవరి 9 (నీలగిరి ఎక్ప్రెస్):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన

-మిగతా 2 లో



## హైడ్రా పేదల జోలికెళ్లదు

- ఆ పేరు చెప్పి భయపెట్టేందుకు ప్రయత్నిస్తే నమ్మొద్దు
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- తుర్కయంజాల్ చెరువు పరిశీలన

తుర్కయంజాల్జనవరి 9 (నీలగిరి ఎక్ప్రెస్):
హైడ్రా పేదల జోలికెళ్లదని, కొందరు కావాలని హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఎవరైనా హైడ్రా పేరు చెప్పి భయపట్టేందుకు ప్రయత్నిస్తే నమ్మొద్దన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ చెరువును హైడ్రా కమిషనర్ పరిశీలించారు. చెరువు తూములు మూసేసి అలుగు పెంచడంతో చెరువు పైభాగంలో పంటపొలాలు, ఇండ్లు నీట

-మిగతా 2 లో



## ముగ్గురు ఆఫీసర్లు 35 ప్రశ్నలు

### రేవంత్ ప్రశ్నలనే ఏసీబి అడిగిందన్న కేటీఆర్

- ఫార్ములా కేసులో ముగిసిన కేటీఆర్ విచారణ
- ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు
- నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా
- విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు
- పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్య

హైదరాబాద్,జనవరి 9 (నీలగిరి ఎక్ప్రెస్):
ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగింసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం

-మిగతా 2 లో





## మోగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా !

- స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం సిద్ధం
- ప్రజా మద్దతు కోసం పార్టీలు పోటీపడుతున్న సమరభేరి
- గ్రామాల అభివృద్ధికి గెలుపు గుర్రాల బాట
- సర్పంచ్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ వ్యూహాలు
- గ్రామాల్లో ప్రజల సమస్యలపై హామీల వర్షం

హైదరాబాద్, జనవరి 9 (నీలగిరి ఎక్ప్రెస్):
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడానికి సమయం ఆసన్నమైంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఇందిరమ్మ ఇళ్ల సర్వే, కులగణన నమోదు ప్రక్రియ, రిజర్వేషన్ల అంశం పూర్తయిన వెంటనే సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో, రాజకీయ పార్టీలన్నీ తమ ప్రచార యుద్ధానికి సిద్ధమవుతూ ప్రజల మన్ననలు పొందేందుకు వ్యూహాత్మక కార్యక్రమాలు చేపడుతున్నాయి. స్థానిక స్థాయిలో ప్రజల ఆశీర్వాదం పొందడం రాష్ట్ర స్థాయిలో గెలుపు బాటగా మారుతుందని అర్థం చేసుకున్న నాయకులు నాడు-నేడు అమలైన పథకాల ద్వారా ప్రజలను ఆకర్షించేందుకు పోటీపడుతున్నారు.

-మిగతా 2 లో






## అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

- -బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
- -సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం
- -రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్,జనవరి 9 (నీలగిరి ఎక్ప్రెస్):
'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో

-మిగతా 2 లో

# ముగ్గురు ఆఫీసర్లు 35 ప్రశ్నలు

(మొదటి తరువాయి)

తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిశోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్‌ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్–న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

(మొదటి తరువాయి)

పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

## 13 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

(మొదటి తరువాయి)

పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

## మోగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా !

(మొదటి తరువాయి)

**పార్టీల సన్నద్ధత:**

**కాంగ్రెస్:**
కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే తన ప్రచారాన్ని ఊపందించింది. ప్రతి ఇంటికి చేరుకుని ఇందిరమ్మ ఇళ్లు, భూమిలేని కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు భరోసా, రైతు రుణ మాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల వంటి పథకాల ప్రభావాన్ని ప్రజలకు తెలియజేస్తున్నారు. "గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే రాబోయే భవిష్యత్ విజయానికి పునాది" అంటూ కార్యకర్తలు శ్రద్ధగా పనిచేస్తున్నారు. అదనంగా, ఇందిరమ్మ పథకాల మళ్లీ అమలు అనే నినాదంతో మరింత బలం పొందే ప్రయత్నం చేస్తున్నారు.

**బీజేపీ:**
బీజేపీ, కేంద్ర పథకాల ఆధారంగా తన ప్రచార పర్వాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, వంటి పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో తమ ఆకర్షణను పెంచుతోంది. బూత్ స్థాయిలో బలమైన కమిటీలు ఏర్పాటు చేసి, ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. "సభ్యుల ప్రతి ఓటు బీజేపీ అభివృద్ధి పథకాల పట్ల కృతజ్ఞతగా మారాలి" అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారు.

**బీఆర్ఎస్:**
తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్, రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ వంటి పథకాల విజయాలను ప్రచారం చేస్తోంది. "తెలంగాణలో అభివృద్ధి చైతన్యం తెచ్చినది బీఆర్ఎస్ మాత్రమే" అనే నినాదంతో ప్రచార యాత్రలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా, గ్రామీణ ప్రజలను ఆకర్షించడానికి ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రాధాన్యంగా చూపిస్తోంది.

**ప్రజల ఆశలు, అధికారుల బాధ్యతలు**


ఎన్నికల తేదీలు దగ్గర పడుతుండటంతో, ప్రజలు కొత్త నాయకులపై ఎక్కువ ఆశలు పెట్టుకుంటున్నారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత ప్రజలు తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై తమ అభ్యర్థుల నుంచి స్పష్టమైన హామీలు కోరుతున్నారు.
ఈ సమయంలో, ఎన్నికల సంఘం సమర్థంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. స్వచ్ఛమైన, ధనాధిక్య రహిత ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఎన్నికల సమరభేరి**

ప్రస్తుతం ఈ ఎన్నికలు స్థానిక నాయకుల సామర్థ్యాన్ని పరీక్షించడంతోపాటు రాష్ట్ర స్థాయిలో రాజకీయ పార్టీల వ్యూహాత్మక విజయానికి కీలకంగా మారాయి. అభ్యర్థుల గెలుపు గుర్రాలకు ప్రజల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)



సుక్మా–బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల (మొదటి తరువాయి) ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

(మొదటి తరువాయి)



రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ – 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్–2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

## హైడ్రా పేదల జోలికెళ్లదు

(మొదటి తరువాయి)



మునుగుతున్నాయని స్థానికులు ఈ నెల 6న హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిషనర్ నేరుగా క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. తుర్కయంజాల్ చెరువు ఎఫ్‌టీఎల్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించామని కమిషనర్ తెలిపారు. ఇరిగేషన్ ఇంజినీర్లు, రెవెన్యూ అధికారులతో చర్చిస్తామన్నారు. అంతేకాకుండా ఐఐటీ, బిట్స్ పిలాని, జేఎన్‌టీయూ విద్యాలయాల ఇంజినీరింగ్ నిపుణులతో కూడా అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ఎన్ఆర్ఎస్‌సీ ఇమేజీలు, గ్రామాలకు చెందిన మ్యాప్స్‌తో పరిశీలించి రెండు మూడు నెలల్లో శాస్త్రీయ పద్ధతుల్లో చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తామన్నారు. నగరంలో కొన్ని చెరువులు మాయమైతే, మరికొన్ని చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధి పెరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వాటిని పరిశీలించి నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. చెరువులోకి మురుగు నీరు వచ్చి చేరుతోందని, ఆ నీరు కిందకు పోవడం లేదని తుర్కయంజాల్ చెరువుపై భాగంలో ఉన్న ఆదిత్య నగర్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. స్థానికంగా పరిశీలించిన కమిషనర్ ఆదిత్య నగర్‌లో ఇంటి స్థలాలు కొన్నప్పుడు ఈ స్థలంలో నీరు నిలువలేదని తెలిపారన్నారు. చెరువుకు సంబంధించిన అన్ని వివరాలూ తెలుసుకొని శాస్త్రీయ పద్ధతిలో ఎఫ్‌టీఎల్‌ను నిర్ణయిస్తామని కమిషనర్ చెప్పారు. ఇక్కడున్న నివాసితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## తెలుగు పంచాంగం 10/1/2025, శుక్రవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:55
తిథి:
శుక్ల పక్ష ఏకాదశి
ప్రారంభం: జనవరి 9 ఉదయం 8:04
ముగింపు: జనవరి 10 ఉదయం 9:50
నక్షత్రం:
భరణి
ప్రారంభం: జనవరి 9 ఉదయం 4:20
ముగింపు: జనవరి 10 ఉదయం 5:54
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 9:45 నుండి 11:20 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 10:56 నుండి 12:19 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:06 నుండి 4:28 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 9:11 నుండి 9:52 వరకు
మధ్యాహ్నం 2:50 నుండి 3:32 వరకు
వర్జ్యం: రాత్రి 2:24 నుండి 4:00 వరకు
పండితుల సూచన:
శుక్రవారం రోజున మహాలక్ష్మీ దేవి పూజకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కుంకుమార్చన, శ్రీ సుక్త పఠనం, మరియు ఆర్థిక సమస్యల నుండి విముక్తి కోసం దానం చేయడం శుభప్రదం. ఏకాదశి సందర్భంగా ఉపవాసం పాటించడం మరియు విష్ణు పూజ విశేష ఫలితాలను అందిస్తుంది.

# తిరుపతి మృతుల కుటుంబాలకు నష్టపరిహారం రూ.25 లక్షలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

-సంఘటన పై పూర్తి విచారణ తర్వాత కఠిన చర్యలు తీసుకుంటాం: మంత్రుల బృందం



**తిరుపతి,జనవరి 09(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వైకుంఠ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు కేంద్రం వద్ద బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలను పరామర్శించడానికి వారికి భరోసా కల్పించేందుకు గౌ. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందం రావడం జరిగిందని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రులు ప్రకటించారు. గురువారం ఉదయం రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని జాయింట్ కలెక్టర్ తో కలసి రుయా ఆసుపత్రి మార్చురి నందు ఉన్న మృతులను పరిశీలించి వారి కుటుంబాలను ఓదార్చివివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మంత్రులు మాట్లాడుతూ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు ప్రదేశం వద్ద తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. వైకుంఠ ఏకాదశి దర్శనం టికెట్లు పొందే ప్రతి చోట సి సి కెమెరా లు ఉన్నాయని వాటిని పరిశీలించి ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.
మృతిచెందిన వారి కుటుంబానికి రూ.25 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. తిరుపతి లో జరిగిన సంఘటన తెలిసినన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను తిరుపతి కి పంపడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇకపై ఇలాంటి సంఘటన జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, మృతులు తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన వారని, వారి మృతదేహాలను ప్రత్యేక వాహనం ద్వారా ఒక అధికారిని పంపించి వారి స్వగ్రామాలకు చేర్చడం జరుగుతుందన్నారు.

## వెల్దండలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం



**వెల్దండ, జనవరి 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీ మల్లు రవి నాగర్ కర్నూల్ సభలో పాల్గొనడానికి వెళ్తున్న సందర్భంగా కొద్దిసేపు వెల్దండ మండలంలో ఆగి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, పర్వత రెడ్డి తో కొద్దిసేపు మాట్లాడారు. వెల్దండ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులతో ముచ్చటించి, కాంగ్రెస్ పార్టీ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో కేటీఆర్కు దక్కని ఊరట



**హైదరాబాద్, జనవరి 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్కు వరుస షాకులు తగులుతున్నాయి. కేటీఆరు ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు కూడా నిరాకరించింది. క్వాష్ పిటిషన్ను రేపు (శుక్రవారం) విచారణకు తీసుకునేందుకు నిరాకరించింది. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్పై ఈనెల 15న విచారణ చేపట్టనుంది.

## వైకుంఠ ఏకాదశి సందర్బంగా శ్రీవారి దర్శనానికి తిరుపతి చేరుకున్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**తిరుపతి, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమల బయలుదేరి ఎయిర్పోర్ట్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి గారు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కలుసుకున్నారు.

## హెూరా హెూరీ క్రికెట్ పోరులో అధికారుల టీమ్ పై విజయం సాధించిన యూత్ టీమ్








**కడ్తాల్, జనవరి 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా ఫార్చ్యూన్ బటర్ ఫ్లై సిటీ మైదానంలో నిర్వహిస్తున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 సరదాగా ఆడిన క్రికెట్ ఆటలో హెూరా హెూరీ క్రికెట్ పోరులో అధికారుల టీమ్ పై కడ్తాల్ యూత్ టీమ్ విజయం సాధించింది. ఈ సందర్భంగా పీసీసీ కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, సిఐ శివప్రసాద్, ఎంపీడీవో సుజాత, చేతుల మీదుగా ప్లేయర్ ఆఫ్ ది అవార్డు టీమ్ ప్లేయర్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించవమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించవమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు..ఈ కార్యక్రమం లో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమా నాయక్, బిచ్య నాయక్ టోర్నీ ఆర్గనైజర్స్, క్రీడా కార్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించం






-కడ్తాల్ పోలీసు ఇన్స్పెక్టర్ శివప్రసాద్
- ఫామ్ హౌస్ లు, ఆటోలు, బైకులు, కిరాణా షాపులు తదితర ప్రాంతాల్లో తనిఖీలు

**కడ్తాల్, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శాంతి భద్రతలకు విఘాగం కల్పిస్తే ఉపేక్షించబోమని కడ్తాల్ పోలీసు ఇన్స్పెక్టర్ శివప్రసాద్ హెచ్చరించారు. గురువారం కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, కానిస్టేబుల్స్ ప్రత్యేక బందోబస్తుతో ఫామ్ హౌస్ లు, కిరాణా షాపులు, జాయింట్ ఆపరేషన్ లో తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపుల్లో గుట్కా తదితర నిషేధిత సరుకులను పరిశీలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. అదేవిధంగా లా అసాఘిక శక్తులు స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం, అనుమానితులను వాకబు చేసినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో ఇతర ప్రదేశాలలో అనుమానితులు సంచరిస్తూ నేరాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని వారిపట్ల ప్రజల అప్రమత్తంగా ఉంటూ ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు విధిగా తెలియజేయాలని సూచించారు. అంసాంఘిక శక్తులు ఎక్కడైనా తలదాచుకున్న ఫామ్ హౌస్ ల్లో ఇతర ప్రాంతాల్లో సంచరించినా వారి కదలికలు పోలీసులకు వెంటనే సమాచారం తెలియజేయాలని ఇన్స్పెక్టర్ శివప్రసాద్ కోరారు.

# పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కనుక సంతోషాన్నిస్తుంది..

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

-జిల్లేడు చౌదరిగుడా మండల 63 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..



**జిల్లేడు చౌదరిగూడెం, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**


పేదింటి ఆడబిడ్డ కూతురు పెళ్లి చేసి ప్రభుత్వం నుంచి పారితోషికం అందుకుంటే ఆ సంతోషం ఎంతో గొప్పగా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లేడు చౌదరిగూడెం మండల పరిధిలోని 63 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద తల్లి బిడ్డ పెళ్లి చేసినప్పుడు ఎన్నో కష్టాలు పడి ఉంటుందని, వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారికి ఈ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో రకాలుగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ వస్తుందని, రానున్న కాలంలో ఆడపిల్లల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పెళ్లి కానుగల్ అందుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయానికి హాజరైన లబ్ధిదారులు మెలకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, కొందరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లేడు చౌదరి గూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, ఎజాస్ అలీ, సలీం, బాలరాజ్, గోపాల్, శివమౌళి, పాలమూరు యాదయ్య, పిట్ట రజిత, యాదగిరి గౌడ్, లింగం గౌడ్, భాస్కర్, గోబ్రియానాయక్, బోయ రామచంద్రయ్య, జగన్మోహన్ రెడ్డి, జక్కని రవి, సురేందర్, వెంకట్ రాములు, అశోక్, తోపాటు లబ్ధిదారులు మండలవాసులు పాల్గొన్నారు.

## చిరునామా కోల్పోతున్న చిన్నారెడ్డి

-సాధారణ కార్యకర్త నుంచి ఏఐసీసీ కార్యదర్శి వరకు ఎదిగినా ప్రాధాన్యత లేదా..?

-స్వయంకృత అపరాధమా?

-కాంగ్రెస్ ఏతరుల పన్నాగమా?





**వనపర్తి, జనవరి 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభాలు, శంకుస్థాపనల కోసం వనపర్తి నియోజకవర్గం లో పర్యటిస్తూ వనపర్తి పట్టణానికి వచ్చిన, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో చిన్నారెడ్డి పాత్ర పెద్దగాకనబడలేదని, కాంగ్రెస్ లో వర్గాలుఉన్నా యని స్పష్టంగా కనబడుతున్నాయని, ప్రజల్లోగుసగుసలు,వినపడుతున్నాయి. ఉదాహరణకి పట్టణంలో నిర్మించిన కటౌట్స్ కానీ, ఫ్లెక్సీలు కానీ, స్వాగతం పలికే సందర్భంగా కాని చిన్నారెడ్డి నీ పక్కన పెట్టారని కాంగ్రెస్ అంతర్గత వర్గాలే బాహాటంగా మాట్లాడుకుంటున్నాయి, గతంలో చిన్నారెడ్డి అసహనానికి గురైన విషయం కూడా మన అందరికీ తెలిసిందే, చివరికి చిన్నారెడ్డి చిరునామా కాంగ్రెస్ లో ఉండనట్టేనా? సాధారణ కార్యకర్త నుంచి ఏఐసీసీలో పదవులు అనుభవించిన చిన్నారెడ్డి, ఈ స్థాయికి రావడానికి గల కారణాలు ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారినట్టేనా?ఇది తాను చేసుకున్న స్వయంకృతపరాధమా? లేదా పార్టీఏతరుల పన్నాగమా? అన్న ప్రశ్నలు వెయ్యినోళ్లతో గుసగుసలాడుతున్నాయి.

## కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన స్వాగతం



**కల్వకుర్తి, జనవరి 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఈరోజు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయత్తు విజయకుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. నాగర్ కర్నూల్ సభలో పాల్గొనడానికి వెళ్తున్న సందర్భంగా, కొద్దిసేపు కల్వకుర్తి పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ముచ్చటించారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితులపై చర్చించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కాయత్తు విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విజయపథంలో ముందుకెళ్తున్న తరుణంలో రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ జరిగినప్పటికీ, కల్వకుర్తి పట్టణంలో కొంతమందికి రుణమాఫీ కాలేదని, వారికి కూడా రుణమాఫీ చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి కనుక, సకాలంలో పాడి రైతులకు పాలు బిల్లు అందేలా చూడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, నాని యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రికి కొమ్ముల గట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**వనపర్తి, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రావులచంద్రశేఖర్ రెడ్డిని కొమ్ముల గట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు ఆహ్వానించారు. పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి కొమ్ముల గట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు 14.01.2025నుండి19.01.2025 రోజులు జరుగుతాయని ఆలయ కమిటీ అర్చకులు సభ్యులు తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగానిరంజన్ రెడ్డి ని రావుల. చంద్రశేఖర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరు అవుతానని, వారిని అహువాణించినందుకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా వాకిటి.శ్రీధర్, చిట్యాల రాము పూజారి శ్రీనివాసులు,నరేష్ కుమార్,వార్డ్ మెంబెర్స్ యాదగిరి,రాములు యాదవ్,అబ్బాకృష్ణయ్య, ఉందే కోటి నాగేంద్రం తదితరులు ఉన్నారు.

## నిజామాబాద్ లో పసుపు రైతుల అవగాహన సదస్సు

హాజరైన వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,కమిషన్ సభ్యులు





**నిజామాబాద్, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఆధ్వర్యంలో కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, భవాని రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్ నిజామాబాద్ జిల్లాలో పసుపు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పసుపు రైతుల యోగక్షేమాలు, గిట్టుబాటు ధర, పసుపు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పసుపు రైతులు ఏ విధంగా ప్రయోజనాలు పొందుతారు, ప్రణాళికలు సిద్ధం ఎలా చేయాలా అనే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించారు. అదేవిధంగా, పసుపు పరిశోధన కేంద్రం కమ్మర్పల్లి పర్యటించి, పసుపు కావాల్సిన తగు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పసుపు రైతుల సంక్షేమం కోసం సమీక్ష సమావేశం నిర్వహించి, రైతులు ఆలంబించవలసిన జాగ్రత్తలు అధికారులతో చర్చించారు.

## ఆమనగల్లు సిహెచ్ సి నూతన భవన నిర్మాణపనులు వేగవంతం



**ఆమనగల్లు, జనవరి 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాలుగు మండలాల ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సుమారు పదిహేడున్నర కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ఆమనగల్లు ప్రభుత్వ కమ్యూనిటి హెల్త్ సెంటర్ భవన నిర్మాణపనులు వేగంగా సాగుతున్నాయి. కల్వకుర్తి ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో ఆసుపత్రి మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణానికి డి.ఇ. రవీందర్ పూజలు నిర్వహించి స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. వచ్చే ఆరు నెలల్లో ఈ ఆసుపత్రి మొత్తం మూడు అంతస్తులతో అధునాతన వసతులతో అందుబాటులోకి తేవడానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాయశక్తులా కృషి చేస్తున్నారు అని ఈ రోజు కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు బాబా పేర్కొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘువేందర్



**కడ్తాల్, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కడ్తాల్ పట్టణ కేంద్రంలో క్రీడాకారులకి క్రికెట్ కిట్టు అందజేసిన తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కడ్తాల్ ప్రాంతంలో ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని వారిని వెలికి తీసి మంచి శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడంలో ప్రభుత్వాలదే ప్రధాన పాత్ర కాబట్టి ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను అత్యుత్తమంగా తీర్చిదిద్దడంలో సరైన చొరవ చూపాలని అన్నారు అంతేకాకుండా క్రీడలు శారీరకంగానే కాకుండా మానసికంగా దృఢంగా ఉండే విధంగా చేస్తాయి కాబట్టి క్రీడలు ఆడడం వలన శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని ఐక్యత బావం ఉంటుందని తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు తె బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో దుడ్డు నాగ రాజు కాన్గుల గణేష్ దేరంగుల శ్రీను దేరంగుల మహేష్ దేవర మహేష్ వరికుప్పల బాలకృష్ణ దండుగుల సాయి వరికుప్పల మల్లేష్ వరికుప్పల శివ వరికకుప్పల రామకృష్ణ మూడ నాగార్జున్ క్రీడాకారులు, క్రీడాభిమానులు యువకులు నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా మలిపెద్ది శ్రీవాసులు గుప్తా ఎన్నిక



**షాద్ నగర్, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆర్యవైశ్య సంఘం 2025-26 కాలానికి నూతన అధ్యక్షుడిగా మలిపెద్ది శ్రీవాసులు గుప్తా నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో అధ్యక్షునిగా మరియు ఇప్పుడు సలహా సంఘ సభ్యునిగా సేవలందించిన మలిపెద్ది శ్రీనివాస్ గుప్తాను పలువురు కొనియాడారు. శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, సంఘం అభివృద్ధికి వాసవి మాత ఆశీస్సులతో ఎల్లప్పుడూ సేవ చేస్తానని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ముగ్గురు ఐఏఎస్‌ల బదిలీ

-% ఉత్తర్వులు జారీ సీఎస్ శాంతికుమారి




హైదరాబాద్**జనవరి 9( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డాక్టర్ యోగితా రాణాను విద్యాశాఖ కార్యదర్శిగా, మైన్స్ అండ్ జియాలజీ కార్యదర్శి కె. సురెంద్ర మోహన్‌ను రవాణాశాఖ కమిషనర్‌గా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్‌కు మైన్స్ అండ్ జియాలజీ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పరిపాలనా విధానంలో భాగంగానే ఈ బదిలీలు చేశామని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## మహాత్మా గాంధీ జాతీయ అవార్డు అందుకున్న సామాజిక కార్యకర్త నరేష్ దండుకి శుభాకాంక్షలు



MAHATMA GANDHI NATIONAL AWARD

महात्मा गाँधी राष्ट्रीय पुरस्कार

CERTIFICATE

OF ACHIEVEMENT

This Certificate is Proudly Presented To

Naresh Dandu

Best Social Activist & Social Worker

Biopharma & Social Activities & Awareness Programs

For Outstanding Dedication And Leadership in Shaping Young Minds, Contributing To The Community, And Exemplifying The Highest Standards Of Excellence.

SociallyPoint Foundation

MAHATMA GANDHI NATIONAL AWARD 2025

Chairman SociallyPoint India

Certificate No: NPA-DL-652667

ISSUANCE DATE : 09 JANUARY 2025

Executive Director SociallyPoint India

నీలగిరి ఎక్స్ ప్రెస్ యాజమాన్యం తరపున మహాత్మా గాంధీ జాతీయ అవార్డును అందుకున్న ప్రతి సామాజిక కార్యకర్త నరేష్ దండు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. సమాజంలోని సమస్యలను పరిష్కరించడంలో మీ నిరంతర కృషి, సేవా దృక్పథం, మరియు అంకితభావం అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. మహాత్మా గాంధీ జీవన స్ఫూర్తిని అనుసరిస్తూ మీరు చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవే కాకుండా, సమాజాన్ని మేల్కొల్పే మహత్తర దిశగా మిమ్మల్ని ముందుకు నడిపిస్తున్నాయి. మీ సేవా యాత్రలో మరింత విజయాలు సాధించాలని మరియు మీ శ్రమ ఫలవంతం కావాలని కోరుకుంటూ, మేము మీకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని తెలియజేస్తున్నాము. మీ సేవా మార్గం మరింత మందికి స్ఫూర్తినిచ్చే విధంగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.

# పెండింగ్ ప్రాజెక్టులను సైతం వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి




**-ప్రభుత్వం నిధులు తెప్పించి జిల్లా అభివృద్ధి చేస్తాం**

**-జిల్లా అధికారులతో సమావేశమైన ఎంపీ. మల్లు రవి**

**-పాల్గొన్న ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, కలెక్టర్. ఆదర్శ్ సురభి**

**వనపర్తి, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ప్రభుత్వ నిధులనుంచే కాకుండా, వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి అన్నారు. గురువారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన అనంతరం, ఎంపీ మల్లు రవి స్థానిక ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నట్లు చెప్పారు. ఇన్ఫ్రాస్ట్రక్చరల్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరపున సి ఎస్ ఆర్ కింద జిల్లాలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరికీ క్యూఆర్ కోడ్ ద్వారా పాఠాలను చదువుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు, అదేవిధంగా మరో సంస్థ ద్వారా సి ఎస్ ఆర్ కింద జిల్లాలో లైబ్రరీ కం రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ సౌకర్యం బాగుంటేనే పంటలు బాగా పండుతాయి అనే ఉద్దేశంతోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో రెండు సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, ఏడు నూతన సబ్ స్టేషన్ లకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఖరారు అయిన తర్వాత అతి తక్కువ సమయం ఉన్నప్పటికీ అధికారులు ఎంతో శ్రద్ధతో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసి సబ్ స్టేషన్ ల శంకుస్థాపనకు సహకరించారని ప్రశంసించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న నీటిపారుదలకు సంబంధించిన ప్రాజెక్టులను సైతం వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇవే కాకుండా, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మరుగుదొడ్లు సహా ఇతర సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. త్వరలోనే వనపర్తి లో యువతకు ఉపాధి,వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అనేక కంపెనీలతో త్వరలో జాబ్ మేళా నిర్వహించడంతోపాటు, లోన్ మేలా కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో సోషల్ వెల్ఫేర్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులను సైతం మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కు విజ్ఞప్తి చేశారు. బుద్ధారం, గణపురం కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా, బుద్ధారం స్టేజి 2, గొల్లపల్లి, ఏదుల రిజర్వాయర్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి త్వరగా ప్రతిపాదనలు పంపి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 29 లేదా 30 తేదీల్లో వనపర్తి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం లోని వీరాయిపల్లిలో వేరుశనగ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. త్వరలోనే జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి శంకుస్థాపన జరగనుందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ జీ విజయభాస్కర్ రెడ్డి , డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ బీజేపీ జిల్లా అధ్యక్ష పదవికి పోల్దాసు రాము పేరును ప్రకటించాలి




**నాగర్ కర్నూల్, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో గురువారం రోజున పోల్దాస్ రాము నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు రాజ్యసభ ఎంపీ సీటు ఇవ్వడం అర్పించదగ్గ విషయం అని అన్నారు. అదేవిధంగా, బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పోల్దాసు రాముకు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు ఇవ్వాలని కోరారు.

పోల్దాసు రాము 30 సంవత్సరాల నుండి బీజేపీ పార్టీకి ఎనలేని సేవలు చేశారని, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బూత్ కమిటీలు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని, అలాగే జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో అన్ని సామాజిక వర్గాలను మరియు రాజకీయ పార్టీలోని నాయకులను సమన్వయపరుస్తూ బీజేపీ పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. పోల్దాసు రాముకు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోల్దాసు రాము, మంగలి మల్లేష్, చిన్నయ్య, మహేష్, శివ, రమేష్ కుమార్, శ్రీశైలం, రాజు, పోల్దాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న చలి..!!



**న్యూఢిల్లీ, జనవరి 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తోంది. మరోసారి ఢిల్లీలో గాలి నాణ్యతలు (ఎక్యూఐ) పడిపోయాయి. గురువారం ఉదయం 7 గంటలకు ఢిల్లీలో 299 వద్ద ఎక్యూఐ నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఆదివారం నుంచి వరుసగా ఢిల్లీలో వాయునాణ్యతలు పడిపోతున్నాయి. దీంతో ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. రహదారులు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఈరోజు ఉదయం 5.30 గంటలకు కనిష్ట 6.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

కాగా, ఉత్తరాది రాష్ట్రాలను చలి వణికిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఈరోజు దట్టమైన మంచు కురిసింది. 7.30 గంటలకు లక్నోలో 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ప్రయాగ్‌రాజ్‌లో 7.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి తెలిపింది. హర్యానా, అంబాలాలో జనవరి 14 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది జమ్మూకాశ్మీర్‌లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. గురువారం 8.30 గంటలకు −3.2, గుల్మార్గ్ −4.6, పహల్గామ్‌లో −10.3, బనిహాల్ 4.8, కుప్వారాలో −3.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

# డాకూ మహరాజ్ ప్రీ ఈవెంట్ రద్దు

## తిరుపతి ఘటన నేపథ్యంలో నిర్ణయం




**అనంతపురం,( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

అనంతపురం వేదికగా శుక్రవారం జరగాల్సిన 'డాకు మహారాజ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేశారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రానున్న చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో అనంతపురంలో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించాలని టీమ్ భావించింది. ఆ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా బాలకృష్ణ అల్లుడు నారా లోకేశ్ వస్తున్నట్లు కూడా తెలిపింది. అయితే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దీన్ని రద్దు చేస్తున్నట్లు నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'తిరుపతిలో జరిగిన ఘటనకు మా చిత్రబృందమంతా ఎంతో బాధ పడుతోంది. పవిత్ర స్థలంలో ఇలాంటి ఘటన జరగడం హృదయ విదారకంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను జరపడం సరికాదని భావిస్తున్నాం. బాధాతప్త హృదయంతో, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని అత్యంత గౌరవంతో నేడు జరగాల్సిన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నాం. ఈ కష్ట సమయంలో మీ అందరి మద్దతు ఉంటుందని ఆశిస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో భక్తులు మరణించిన విషయం తెలిసిందే. తిరుపతి ఘటనపై బాలకృష్ణ స్పందించారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వెల్దండలో పశుగణన సమగ్ర సర్వే ప్రారంభం



**వెల్దండ, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వెల్దండ మండల కేంద్రంలో పశుగణన సమగ్ర సర్వే ప్రారంభమైంది. దేశంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ సర్వేలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లావ్యాప్తంగా పశుగణన సమగ్ర సర్వే కొనసాగుతోంది. వెల్దండ మండలంలో ఇంటింటికి తిరిగి పశువులు, మేకలు, గొర్రెలు ఎన్ని ఉన్నాయో డేటా మొత్తం సేకరించి, ఎలిమినేటర్ సహాయంతో డేటాను కలెక్ట్ చేస్తున్నారు.

పశువైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ, ప్రజలందరూ సహకరించి సమగ్ర పశుగణన సర్వేను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సర్వే ఆధారంగా పశువులకు అవసరమైన మందులు జారీ చేయడం జరుగుతుందని వివరించారు. రైతులందరూ ఫిబ్రవరి 28 లోగా తమ పశుసంఖ్య వివరాలను సర్వే చేయించుకోవాలని, ఈ సర్వేకు సంబంధించిన ఎలిమినేటర్లకు పశువైద్య అధికారులు సూచనలు ఇచ్చారని పేర్కొన్నారు.

# ఉత్తరద్వార దర్శనం వైభవం



**హైదరాబాద్, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఉత్సాహంతో సిద్ధమవుతున్నారు. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి రోజున శేషతల్పం మీద శయనించే విష్ణుమూర్తిని ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి వచ్చిన సందర్భంలో, ఉత్తర ద్వారం నుండి స్వామిని దర్శించుకోవడం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి రోజు విష్ణుదర్శనం అనంతరం పూజ చేసి, ఉపవాసం ఉంటే అఖండ ఐశ్వర్యం సిద్ధిస్తుందంటారు. ఈ పవిత్ర సందర్భంలో భక్తులు జన్మజన్మల పాపాలు తొలగిపోయి పుణ్య లోకాలు ప్రాప్తిస్తాయని ప్రతీతి ఉంది. ఇలాంటి శుభ సందర్భం కోసం దేశంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఉత్తర ద్వార దర్శనం కోసం తరలివస్తున్నారు. విభిన్న రీతుల పూజలు, ఉపవాసం, ప్రత్యేక అలంకారాలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించేందుకు దేవాలయాలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో ఆ ప్రక్రియ మళ్లీ వాయిదా




**న్యూఢిల్లీ,జనవరి 9( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

# మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

## బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం



**హైదరాబాద్‌జనవరి 9( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మెహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుకున్నట్టుగానే గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

# శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించిన వెల్దండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**వెల్దండ, జనవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: వెల్దండ మండలానికి చెందిన బసవ వోని శ్రీనివాసులు కొద్దిరోజుల కిందట కస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి, బిఆర్ఎస్ పార్టీ తరఫున పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. బసవ వోని శ్రీనివాసులు కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ నాయకులు కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చలిచీమల జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ వై వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, వైస్ ఎంపీపీ కొమ్మిగోని వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గుద్ధ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చంద్రమోహన్ రెడ్డి, కానుగుల జోగయ్య, చల్ల మధుసూదన్ రెడ్డి, డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు జంగయ్య, జంగిలి కొప్పు నాగయ్య, తిరుపతిరెడ్డి, మండల యువ నాయకులు జంగలి ఆనంద్, ప్రసాద్, పోలే అశోక్, జోగు రవికుమార్, బిట్టు సైదులు, జంగిలి ప్రవీణ్, మట్ట శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాజస్థాన్‌కు మంత్రి సీతక్క

## - చింతన్ శివీర్‌లో శనివారం ప్రసంగం

**జనవరి 9( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
**–హైదరాబాద్**

రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) రాజస్థాన్‌లోని ఉదరుపూర్‌కు వెళ్లనున్నారు. అక్కడ శనివారం జరిగే చింతన్ శివీర్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, అంగన్వాడీ పోషన్ 2.0పై అందులో చర్చ జరుగనున్నది. తెలంగాణలో మహిళా, శిశు సంక్షేమం కోసం ప్రత్యేకంగా అమలవుతున్న పథకాలు, కేంద్రం నుంచి ఆశిస్తున్న సహకారం, తదితర అంశాలపై సీతక్క ప్రసంగించనున్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ






**మహేశ్వరం జనవరి 9( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

బాలపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ల శ్రీనివాస్ గుప్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండరు అవిస్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మి నారాయణ గుప్త ముఖ్య అతిధిగా హాజరై వాసవి కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బిలకంటి కీరణ్ జిల్లా కోశాధికారి వనపర్తి భద్రినాద్ గుప్త , జిల్లా మహిళా అధ్యక్షురాలు రమాదేవి, పోలటికల్ చైర్మన్ కోత్త రవి, సేహదల్ అధ్యక్షుడు బచ్చు మహేష్, నాగబండి నగేష్ మరియు బస్తి సంఘం ల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం

**నల్లగొండ,జనవరి 9( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే..మునుగోడు మండల కేంద్రంలో దొంగలు హడలెత్తించారు. వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు స్వీట్ హౌస్‌లో రూ.70,000 నగదు, వారి ఇంట్లోనే 12 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వడ్డెర గూడెంకు చెందిన ముద్దంగుల నర్సింహా ఇంట్లో రెండు లక్షల యాభై వేల నగదు అపహరించినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీరాములుకు చెందిన బైక్ అపహరణకు గురైంది. మునుగోడు లోని వెనిగల పురుషోత్తమ్ ఇంట్లో రూ.60,000 నగదు, అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీస్‌లో సైతం దొంగతనం జరుగడం విశేషం.